క్లుప్తంగా

ముఠా వర్కర్ల కూలీ పెంపుదల



చర్చల్లో పాల్గొన్న యజమానులు, కార్మికులు

మార్కాపురం: ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పట్టణంలోని పాతమార్కెట్ ముఠా వర్కర్ల కూలీ ధర పెంచేందుకు యాజమాన్యం అంగీకరించినట్లు సీపీఐ నాయకుడు అందె నాసరయ్య, ఏఐటీయూసీ నాయకులు షేక్ ఖాశీం తెలిపారు. బుధవారం జరిగిన చర్చల్లో యజమానులు 30 శాతం కూలీ పెంచేందుకు అంగీకరించినట్లు తెలిపారు. ప్రభుత్వం ముఠా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్ వర్తింపజేయాలని కోరారు. చర్చల్లో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, యజమానుల తరుపున ఊటుకూరి మాధవరావు, భాస్కరరావు, గిరిబ్రహ్మం, రమేష్, కార్మికుల తరుపున రమణ, గైకోటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

కురిచేడు: మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని గురువారం ఉదయం 11 గంటలకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశపు హాలులో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వసంతరావునాయక్ తెలిపారు. ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, అన్నిశాఖల అధికారులు తగు సమాచారంతో రావాలని ఆయన కోరారు.

ఏఎంసీ చెక్‌పోస్ట్ ప్రారంభం

దర్శి: మండలంలోని రాజంపల్లిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చెక్‌పోస్ట్‌ను దర్శి ఏఎంసీ చైర్మన్ వైవీ సుబ్బయ్య బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సుబ్బయ్య మాట్లాడుతూ కరోనా సమయంలో వ్యవసాయ సాగు చట్టాలు ఉన్నప్పుడు రాజంపల్లి చెక్‌పోస్టు తీసివేయడం జరిగిందన్నారు. తిరిగి చెక్‌పోస్ట్ ఏర్పాటు చేయలేదని చెప్పారు. సాగు చట్టాలు రద్దుచేసిన అనంతరం మళ్లీ రాజంపల్లిలో చెక్‌పోస్ట్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ పన్నును ఈ చెక్‌పోస్ట్ ద్వారా వసూలు చేయనున్నట్లు చెప్పారు.

15 నుంచి సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులు

మార్కాపురం టౌన్: సీపీఎం జిల్లా రాజకీయ శిక్షణా తరగతులను ఈనెల 15,16వ తేదీల్లో మార్కాపురం పట్టణంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌డీ హనీఫ్ తెలిపారు. బుధవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సీపీఎం పట్టణ, మండల కార్యదర్శులు సోమయ్య, బాలనాగయ్య, డీకెఎం రఫీ, రూబెన్, రాజు, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అటవీ ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలి

గిద్దలూరు రూరల్: మండలంలోని దిగువమెట్ట డీఆర్ఓ వంశీకృష్ణపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ పట్టణంలోని అటవీ శాఖ కార్యాలయం ఎదుట బుధవారం గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజునాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ వై.నరసింహారావుకు వినతి పత్రం అందజేశారు. స్థానికంగా డీఆర్ఓ.. ఎస్టీలపై దాడులు నిర్వహిస్తూ వేధిస్తున్నాడని ఆరోపించారు. విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. గిరిజన నాయకులు సుబ్బునాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రవినాయక్, దిగువమెట్ట తండా సర్పంచి అంజినాయక్ పాల్గొన్నారు.

బలహీన వర్గాలు ఐక్యం కావాలి

గిద్దలూరు రూరల్: బడుగు బలహీన వర్గాల ప్రజలు ఐక్యం కావాల్సిన అవసరం ఉందని బీసీ నాయకులు పెట్టెల నారాయణ యాదవ్ అన్నారు. పట్టణంలోని జ్యోతిరావుపూలే పార్కు ఆవరణలో బుధవారం ప్రజా సింహ గర్జన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఈ నెల 23వ తేదీన గుంటూరులో బోడె రామచంద్రయాదవ్ ఆధ్వర్యంలో ప్రజా సింహ గర్జనకు బీసీలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన కోరారు. బీసీ నాయకులు ఓ.వెంకటయ్య యాదవ్, తొండమల్ల బ్రహ్మయ్య, కమ్మనేతుల విజయరాజు, పెట్టెల శ్రీరామ్, కోటిలింగాచారి, షేక్ యూసఫ్, డేవిడ్, శాంతకుమారి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

బేస్తవారిపేట: మండలంలోని అన్ని గ్రామాల్లో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు గురువారం మధ్యాహ్నం వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్‌శాఖ ఏడీఏ బాలఅంకయ్య తెలిపారు. కంభం నుంచి అక్కపల్లె విద్యుత్ సబ్‌స్టేషన్ ఫీడర్ మరమ్మతుల పనులు జరుగుతున్నాయన్నారు. రైతులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

దర్శి: ఎదురెదురుగా వస్తున్న రెండు మోటారు బైక్‌లు ఢీకొని అదాం అనే యువకుడికి గాయాలైన సంఘటన లంకోజనపల్లి రోడ్డులో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. ఆదాం దర్శిలో తన పనులు ముగించుకుని స్వగ్రామమైన పొదిలి మండలం ఈగలపాడుకు వెళుతున్నాడు. ఎదురుగా వ్యక్తి మోటారు సైకిల్ ఢీకొనడంతో రెండో వ్యక్తికి కూడా వ్యక్తికి స్వల్ప గాయాలు కాగా ఆదాంకు తీవ్రగాయాలు అయ్యాయి. 108వాహనంలో ఆదాంను దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం నిమిత్తం ఒంగోలు తీసుకువెళుతున్నట్లు పేర్కొన్నారు.



సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించి దరఖాస్తు చేయించడం, ఆపద సమయాల్లో అండగా నిలవడం, ఒకటో తేదీ తెల్లవారుజామునే అవ్వాతాతల తలుపుతట్టి పింఛను డబ్బు చేతికందించి వారి ఆశీస్సులు పొందడం.. ఇదీ వలంటీర్ల పని. వాస్తవానికి వలంటీర్లు చేస్తున్నది పనికాదు సమాజసేవ. కేవలం రూ.5 వేల గౌరవ వేతనం తీసుకుంటున్న వలంటీర్లు కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలు సైతం లెక్క చేయకుండా ప్రజలకు అండగా నిలిచి మన్ననలు పొందారు.

వైద్యశాలకు వచ్చి పింఛన్ ఇచ్చారు

మా అమ్మ బందెల శారమ్మకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో గుంటూరులోని వైద్యశాలలో చికిత్స అందిస్తున్నాం. శతకోడు గ్రామ వలంటీర్ జయరావు తన సొంత ఖర్చులు పెట్టుకుని 300 కిమీ వచ్చి గుంటూరులో ఉన్న మా అమ్మకు పింఛన్ అందచేశారు. ఆ నగదు మా లాంటి పేదలకు ఎంతో సాయంగా ఉంటుంది. అదే అధికారులు నగదు ఇవ్వాల్సి వస్తే ఇబ్బంది పడేవాళ్లం. జగనన్న పెట్టిన వలంటీర్ సాయం చేయాలనే ఉద్దేశంతో గుంటూరు రావడంతో మాకు చాల సంతోషం వేసింది. జగనన్నకు ఎప్పుడూ రుణపడి ఉంటాం.



గుంటూరు వైద్యశాలలో పింఛన్ అందజేస్తున్న వలంటీర్

కరోనా సమయంలో సేవలు అద్భుతం



నేను మార్కాపురం మున్సిపాలిటీలోని 28వ వార్డులో నివసిస్తున్నా. సీజనల్‌గా తోపుడు బండిపై పండ్లు అమ్ముతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నా. 2020లో కరోనా ఉధృతంగా ఉన్న సమయంలో లాక్‌డౌన్ వల్ల బయటకు అడుగుపెట్టలేని పరిస్థితి. అప్పుడు మా వలంటీర్ రాధ చాలా సహాయం చేసింది. బయటకు వస్తే ఎక్కడ కరోనా బారిన పడతామోనని అందరూ బయపడుతున్నా.. మా వలంటీర్ మాత్రం ఇంట్లోకి కావాల్సిన నిత్యావసర వస్తువులు, అవసరమైన మందులను తెచ్చి ఇచ్చింది. ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి అందించిన నిత్యావసర సరుకుల కిట్టును కూడా మాకు అందించింది.

– కృష్ణంశెట్టి వెంకటరంగయ్య, మార్కాపురం

అర్హులందరికీ న్యాయం చేయడమే ధ్యేయం



ఈదరలో సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంపీపీ



పెద్దదోర్నాల: సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంపీడీఓ



దొనకొండలో సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంపీపీ, తహసీల్దార్



బొద్దికూరపాడులో ప్రజలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న అధికారులు

దర్శి: అర్హులందరికీ న్యాయం చేయడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహిస్తోందని ఈవోఆర్డీ శోభన్‌బాబు, డీటీ రవికుమార్ తెలిపారు. మండలంలోని తూర్పువీరాయపాలెంలో ఈఓఆర్డీ, డీటీ, తూర్పువెంకటాపురంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు ఆయా గ్రామాల సచివాలయాల పరిధిలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. తూర్పువీరాయపాలెంలో 754 అర్జీలు రాగా, 715 పరిష్కారమయ్యాయి. 39 అర్జీలకు సమయం కేటాయించారు. తూర్పువెంకటాపురంలో 401 అర్జీలు రాగా, 399 పరిష్కారమయ్యాయి. 2 అర్జీలకు సమయం కేటాయించారు. వీఆర్వో నరసింహారావు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

దొనకొండలో...

దొనకొండ: స్థానిక సచివాలయాల్లో బుధవారం అధికారులు, ప్రజాప్రతినిధులు జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, తహసీల్దార్ ఎం.సువర్ణ, ఎంపీడీఓ వి.వసంతరావునాయక్, జెడ్పీటీసీ మురికిపూడి సుధాకర్, సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌రత్నకుమారి దేవానంద్, సచివాలయాల కన్వీనర్ గుంటు పోలయ్య, కోఆప్షన్ సభ్యులు గఫార్, ఎంపీటీసీ గుంటు అమ్మాజీ అజయ్, ఈఓఆర్‌డీ ఎస్.డేవిడ్, వీఆర్ఓ హరినారాయణ, కార్యదర్శులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

పేదలకు వరం.. జగనన్న సురక్ష

ముండ్లమూరు: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న సురక్ష గ్రామ సభలు పేదలకు వరమని ఎంపీపీ సుంకర సునీతాబ్రహ్మారెడ్డి అన్నారు. మండలంలోని ఈదర, పసుపుగల్లు గ్రామాల్లో బుధవారం జగనన్న సురక్ష గ్రామ సభలు నిర్వహించి మాట్లాడారు. తహసీల్దార్ నయీంఅహ్మద్, ఎంపీడీవో కుసుమకుమారి, ఈవోఆర్డీ రాజశేఖరరెడ్డి, సర్పంచ్‌లు వంగల పద్మావతిశ్రీనివాసరెడ్డి, బాల సుందరరావు, ఎంపీటీసీ అంజయ్య, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు

తాళ్లూరు (ముండ్లమూరు): జగనన్న సురక్ష కార్యక్రమాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు తహసీల్దార్ కేవీ ప్రసాద్ తెలిపారు. మండలంలోని బొద్దికూరపాడు, వెలుగువారిపాలెం గ్రామాల్లో బుధవారం జగనన్న సురక్ష గ్రామసభలు నిర్వహించారు. ఈవోఆర్డీ కేజీఎస్ రాజు, డీటీ అమ్మానుయేలు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా అడుగులు

కురిచేడు: జగనన్న సురక్ష కార్యక్రమాలతో అభివృద్ధే లక్ష్యంగా అడుగులు వేద్దామని జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని కల్లూరు, పెద్దవరం గ్రామాల్లో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. కల్లూరులో 918 అర్జీలు రాగా, 638కి టోకెన్లు అందించారు. మిగతా దరఖాస్తులు కూడా పరిశీలించి పరిష్కరిస్తామని జెడ్పీటీసీ తెలిపారు. పెద్దవరంలో 391 దరఖాస్తులు రాగా, 382 టోకెన్లు రిజిష్టర్ చేసినట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాలలో ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ, జేసీఎస్ కన్వీనరు మేరువ సుబ్బారెడ్డి, సర్పంచ్‌లు నక్కా రామకృష్ణ, సాదం రాజేశ్వరి, మాలెపాటి నాగేశ్వరరావు, మార్లెళ్ల కాశీచెన్నకేశవులు, తహసీల్దార్ జ్వాలానరసింహారావు, ఈవోఆర్డీ ఆర్‌వీఎస్ ప్రసాదు, డిప్యూటీ తహసీల్దార్ రాధాకృష్ణ, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

పుల్లలచెరువు: గ్రామాల్లో అర్హులకు మంచి జరగాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని, అందుకు ఏర్పాటు చేసిందే జగనన్న సురక్ష అని ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ రెంటపల్లి సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నరజాముల తండా, ఐటీవరం గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమాల ద్వారా అర్జీలు స్వీకరించి సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఎంపీపీ లాజర్, తహసీల్దార్ దాసు, ఎంపీడీవో మరియదాసు, ఈవోఆర్డీ బాలునాయక్, ఎంఎల్ఓ వాసు, సచివాలమ మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రాచర్ల: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష పథకంతో పెండింగ్‌లో ఉన్న సమస్యలు అన్ని పరిష్కారమవుతాయని తహసీల్దార్ ఎం.దిలీప్‌కుమార్ అన్నారు. మండలంలోని సత్యవోలు, జేపీ చెరువు గ్రామ సచివాలయాల్లో బుధవారం జగనన్న సురక్ష క్యాంపులు ఏర్పాటు చేసి నిత్యం



సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న సబ్ కలెక్టర్, జెడ్పీటీసీ

ఎదుర్కొంటున్న సమస్యలు అగిడి తెలుసుకుని అక్కడ పరిష్కారించేలా చర్యలు చేపట్టారు. అంతేగాక సచివాలయ ఉద్యోగులు, గ్రామ వలంటీర్లతో కలిసి నిత్యం వివిధ ధ్రువీకరణ పత్రాల కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా జగనన్న సురక్ష కార్యక్రమంలో అక్కడ మంజూరు చేస్తున్నారన్నారు. జేపీ చెరువు, సత్యవోలు సర్పంచ్‌లు షేక్ ఖాశింబీ, చెరుకుపల్లి బాలీశ్వరమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ చిన్నఅబ్బయ్య, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బేస్తవారిపేట: జగనన్న సురక్ష పథకంలో అర్హులకు న్యాయం జరగాలని ఎంపీడీఓ చెన్నకేశవరెడ్డి, తహసీల్దార్ డీవీబీ వరకుమార్ అన్నారు. మండలంలోని జేసీ అగ్రహారం, కోనపల్లెలో జగనన్న సురక్ష కార్యక్రమం బుధవారం నిర్వహించారు. వలంటీర్లు ఇంటింటికీ తిరిగి సమస్యలు గుర్తించాలన్నారు. సచివాలయంలో పరిష్కరించలేని సమస్యలు ఉంటే జగనన్నకు చెబుదాంలో నమోదు చేయించాలని సూచించారు. అర్హత ఉండి ఏ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందకుండా ఉండకూడదనే లక్ష్యంతో ఈ కార్యక్రమంలో ప్రవేశ పెట్టినట్లు పేర్కొన్నారు. మండల జేసీఎస్ కన్వీనర్ టీవీఎస్‌పీ శర్మ, జెడ్పీటీసీ బీవీ రాజయ్య, ఎంటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

అర్ధవీడు (కంభం): జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సరైన ధ్రువీకరణ పత్రాలు తీసుకొని సర్టిఫికెట్లు అందజేయాలని మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్ అన్నారు. మండలంలోని పెద్దకందుకూరులో బుధవారం ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సర్టిఫికెట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా అవసరమైన సర్టిఫికెట్లు నేరుగా పొందేందుకు ఇదొక మంచి అవకాశమని, అవసరమైన యువకులు, విద్యార్థులు, నిరుద్యోగులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు చెన్ను విజయ, సర్పంచ్ రామకృష్ణారెడ్డి, ఎంపీడీఓ జగదీష్, జేసీఎస్ కన్వీనర్ ఏరువ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

త్రిపురాంతకం: జగనన్న సురక్ష పథకం ద్వారా సులభతరంగా సమస్యలు పరిష్కారమై క్షేత్రస్థాయిలోనే అవసరమైన సర్వీసులు అందుతున్నాయని ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రాజుపాలెంలో జగనన్న సురక్ష కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం ప్రవేశ పెట్టి లబ్ధిదారులకు ఎలాంటి ఖర్చు లేకుండా అవసరమైన సర్టిఫికెట్లు అందించనున్నట్లు వివరించారు. సర్పంచ్ బి.కృపావతి, ఎంపీటీసీ చల్లా జ్యోతి, తహసీల్దార్ వి.కిరణ్, వీఆర్ఓ కాశింపీరా, పంచాయతీ కార్యదర్శి కళ్యాణి, ఎంఎల్ఓ మల్లారెడ్డి, సచివాలయాల కన్వీనర్ యల్లారెడ్డి పాల్గొన్నారు. 560 మందికి సర్టిఫికెట్లు అందజేశారు.

యర్రగొండపాలెం: మండలంలోని వీరభద్రాపురం, మొగుళ్లపల్లి సచివాలయాలపరిధిలోబుధవారం ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో అధికారులు 914 సర్వీసులు పరిష్కరించారు. వీరభద్రాపురంలో 696 సర్వీసులు, మొగుళ్లపల్లిలో 258 సర్వీసులకు సంబంధించి లబ్ధిదారులకు ఉచితంగా సర్టిఫికెట్లు అందచేశారు. ఆయా కార్యక్రమాల్లో డీఎల్‌డీవో బీవీఎస్ సాయికుమార్, తహసీల్దార్ కె.రవీంద్రరెడ్డి, ఎంపీడీవో వైవీ నాగేశ్వర ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్లు విజయభాస్కర్, ఈవోపీఆర్డీ ఈదుల రాజశేఖరరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు రామిరెడ్డి, బాలకృష్ణ, సర్పంచ్ పబ్బిశెట్టి మంజుల శ్రీనివాస్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ ఎం.బాలగురవయ్య, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఎం.ఆదిశేషు, సర్పంచులు కె.వెంకటేశ్వరరెడ్డి, ఆశీర్వాదం, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వై.వెంకటేశ్వరరెడ్డి, నియోజకవర్గ అధికారప్రతినిధి ఎస్.వెంకటరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు బి.బాలచెన్నయ్య పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: మండల పరిధిలోని చిన్నదోర్నాల, మండల కేంద్రంలోని మూడో సచివాలయాల్లో బుధవారం జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలం కేంద్రంలోని సచివాలయంలో ఎంపీడీఓ విజయ పాల్గొని ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లు అందజేశారు. మండల పరిధిలోని చిన్నదోర్నాలలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ వేణుగోపాలరావు పాల్గొని ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లు అందజేశారు.

గిద్దలూరు రూరల్: జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతున్నాయని ఎంపీపీ కడప లక్ష్మి అన్నారు. జగనన్న సురక్ష పథకం కార్యక్రమంలో భాగంగా మండలంలోని పాదలకుంటపల్లె, ఓబులాపురం గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. 11 రకాల సర్టిఫికెట్లను అధికారయంత్రాంగం ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పంపిణీ చేయడం చాలా మంచి కార్యక్రమం అన్నారు. తహసీల్దార్ డి.సీతారామయ్య, ఎంపీడీఓ హేమలత, మండల ప్రత్యేకాధికారి విష్ణువర్ధన్, వైఎస్సార్ సీపీ నాయకులు ఓబులరావు పాల్గొన్నారు.

పెద్దారవీడు: మండలంలోని చట్లమిట్ల సచివాలయంలో సర్పంచ్ ఏర్వ అల్లూరమ్మ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం బుధవారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల సచివాలయ కన్వీనర్ ఏర్వ వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అర్హతే ఆధారంగా పార్టీలు, కులమతాలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఏకైకా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. అర్హులైన అబ్ధిదారులకు ఉచితంగా సర్టిఫికెట్లు అధికారులు పంపిణీ చేశారు. రేగుమానిపల్లె సర్పంచ్ పాలగిరి రామాంజనేయరెడ్డి, తహసీల్దార్ ఎంవీ కృష్ణారెడ్డి, డీటీ సీహెచ్ రాజేష్, ఈఓఆర్డీ బాలకోటయ్య, కార్యదర్శులు హనుమంతనాయక్, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

కొమరోలు: రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకా అర్హులు లబ్ధి పొందాలని ఎంపీపీ కామూరి అమూల్య సూచించారు. మండలంలోని నల్లగుంట్ల సచివాలయంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ అమూల్య అర్హులకు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. సర్పంచ్ ప్రదీప్‌కుమార్, ఎంపీటీసీలు కామూరి శ్రీనివాసులరెడ్డి, సీహెచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో నరసయ్య పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సమస్యలు పరిష్కారం

మార్కాపురం: రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లను ఉచితంగా అందిస్తూ తద్వారా సంక్షేమ పథకాలు పొందేందుకు అవకాశం కల్పిస్తోందని మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ పేర్కొన్నారు. పట్టణంలోని 12వ సచివాలయం పరిధిలోని 20, 21 వార్డుల్లో వైస్ చైర్మన్ ఇస్మాయిల్, 11వ సచివాలయం పరిధిలోని 18,19 వార్డుల్లో చైర్మన్ బాలమురళీకృష్ణ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి కమిషనర్ సుబాని, వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాసులు, ఏఎంసీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, 18, 19వ వార్డు కౌన్సిలర్లు కరీముల్లా, రంగలక్ష్మమ్మ, 11వ వార్డు ఇన్‌చార్జి ఉత్తమకుమార్, 20, 21వ వార్డు కౌన్సిలర్లు షేక్ సలీమ్, షేక్ భాను, నాలి కొండయ్య యాదవ్, జేసీఎస్ కన్వీనర్ పత్తి రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

పొదిలి రూరల్: మండలంలోని కుంచేపల్లి సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి తహసీల్దార్ అశోక్‌కుమార్ రెడ్డి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీకృష్ణ, ఈఓఆర్డీ రాజశేఖర్, జేసీఎస్ కన్వీనరు పేరం సుభాష్‌చంద్రబోస్‌రెడ్డి, పేరం నాగిరెడ్డి, సచివాలయ సిబ్బంది, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

పొదిలి: స్థానిక మూడో సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. నగర పంచాయతీ కమిషనర్ జోషఫ్ డానియేల్, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షురాలు నూర్జహాన్ బేగం సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కె.నరసింహారావు, మాజీ వార్డు సభ్యుడు ఖాశీం, మాజీ ఎంపీటీసీ ఏడుకొండలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మారుతీరావు తదితరులు పాల్గొన్నారు.

తర్లుపాడు: మండలంలోని నాగెళ్లముడుపు సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎంపీపీ భూలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దరఖాస్తుదారులకు సర్టిఫికెట్లను అందించి, ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ తిరుమల బాలసుబ్బమ్మ, తహసీల్దార్ అబ్దుల్ హమీద్, వైస్ ఎంపీపీ కందుల సుజాత, జేసీఎస్ కన్వీనర్ రామాంజనేయరెడ్డి, వైస్ సర్పంచ్ సీహెచ్ వెంకటేశ్వర్లు, నాయకులు బాలగురవారెడ్డి, అంజయ్య, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



వై.పాలెం: లబ్ధిదారులకు సర్టిఫికెట్ అందజేస్తున్న అధికారులు



త్రిపురాంతకం జగనన్న సురక్షలో సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంపీపీ



సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ చెన్నకేశవరెడ్డి



తూర్పువీరాయపాలెంలో సర్టిఫికెట్లు అందజేస్తున్న ఈవోఆర్డీ, డీటీ



పుల్లలచెరువులో లబ్ధిదారులకు సర్టిఫికెట్స్ అందిస్తున్న నాయకులు



కొమరోలు: మహిళకు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ఎంపీపీ అమూల్య



పెద్దారవీడు: ధ్రువీకరణ పత్రం అందిస్తున్న సర్పంచ్ ఏర్వ అల్లూరమ్మ, పార్టీ నాయకులు



లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ఎంపీపీ



మార్కాపురంలో సర్టిఫికెట్లు అందిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ ఇస్మాయిల్



కుంచేపల్లిలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న అధికారులు



పొదిలిలో సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న నూర్జహాన్



నాగెళ్లముడుపులో మాట్లాడుతున్న ఎంపీపీ భూలక్ష్మి

ఉపాధ్యాయుడి బదిలీ

● విద్యార్థులు కన్నీటి పర్యంతం

తర్లుపాడు: స్థానిక ఎంపీపీఎస్ బాలికల పాఠశాలలో గత 28 సంవత్సరాలుగా ప్రధానో పాధ్యాయునిగా పనిచేస్తూ ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన శ్రీహరిచక్రవర్తి బదిలీపై త్రిపురాంతకం మండలం గొల్లవాండ్లపల్లికి వెళ్లారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాల ఆవరణలో ఆయనకు వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. పలువురు నాయకులు, గ్రామస్తులు శ్రీహరిచక్రవర్తి సేవలను కొనియాడారు. పాఠశాల విద్యార్థులు మాత్రం కంటతడి పెట్టారు. ఇక్కడే ఉండాలంటూ అభ్యర్థించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పి.కృష్ణారావు, రిటైర్డ్ జూనియర్ అసిస్టెంట్ ముసలయ్య, ఉపాధ్యాయులు పాల్, సచివాలయ ఉద్యోగులు రవితేజ, శ్రీధర్‌రెడ్డి, శంకర్, ఎమ్మార్సీ ఎం.ప్రభాకర్, ఉపాధ్యాయులు మురారి శ్రీనివాసులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న తోటి సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు

పొదిలి జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎంగా కరీమున్

పొదిలి: స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా పి.కరీమున్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. పాఠశాల హెచ్‌ఎంగా పనిచేస్తూ, మర్రిపూడి ఎంఈఓగా బదిలీపై వెళ్తున్న ఈవీ రంగయ్య.. నూతన హెచ్‌ఎంను సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ బీవీ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

త్రిపురాంతకం ఎస్‌ఐగా సుమన్

త్రిపురాంతకం: స్థానిక పోలీసుస్టేషన్ ఎస్‌ఐగా సుమన్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన మార్కాపురం రూరల్ ఎస్‌ఐగా విధులు నిర్వర్తిస్తూ బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్‌ఐ జీవీ సైదులు ఒంగోలు వీఆర్‌కు బదిలీపై వెళ్లారు. అప్పటి నుంచి ఈ పోస్టు ఖాళీగా ఉంది. ఇటీవల సాధారణ బదిలీల్లో సుమన్ ఎస్‌ఐగా బదిలీపై వచ్చారు. ఈయనను పలువురు ప్రముఖులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.